వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 191
మంగళవారం | 30 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

## బ్రహ్మోత్సవాలకు రండి

మంత్రి సురేఖను ఆహ్వానించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు



2 లో..




వివరాలు 2లో..

- కొత్తగా పుట్టుకొచ్చిన రిసార్టులు, ఫంక్షన్ హాల్స్
- పుట్టగొడుగుల్లా ఫుడ్ కోర్టులు
- పురావస్తు శాఖ నిబంధనలకు తూట్లు
- పొలిటికల్ అండతో విధ్వంసం

# ఖిలాలో.. ఇష్టారాజ్యం






## అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

ఒకనాడు శత్రు దుర్భేద్యంగా విరాజిల్లిన కాకతీయుల కోట నేడు అక్రమార్కులకు నిలయంగా మారింది. శత్రువులెవరూ కోటలోకి ప్రవేశించకుండా కోటచుట్టూ నిర్మించిన చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కావడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు, గుడిసెలు, భవంతులు వెలిశాయి. అక్కడితో ఆగని అక్రమార్కులు ఖిలావరంగల్ కోటలో ఎలాంటి అనుమతులు లేకుండా రిసార్టులు, ఫంక్షన్ హాల్స్ నిర్మించారు. పుట్టగొడుగుల్లా ఫుడ్ కోర్టులు పుట్టుకొచ్చాయి. పురావస్తు శాఖ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే కొందరు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అక్రమార్కులకు అండగా నిలిచినందునే వారి దందా మూడు రిసార్టులు ఆరు ఫుడ్ కోర్టుల్లాగా దినదినాభివృద్ధి చెందుతోందన్న విమర్శలున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే అలనాటి కాకతీయుల చారిత్రక కట్టడాలు కాలగర్భంలో కలిసిపోక తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిన బల్దియా అధికారులు ఖిలావరంగల్ పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



2లో..




8 లో..

## 'ప్రత్యేక'పాలనలోకి.. గ్రామపంచాయతీలు

- రేపటితో ముగియనున్న సర్పంచి కాలం
- పొడిగించాలంటున్న నేతలు

## ఫిబ్రవరి 10లోగా పనులు పూర్తి కావాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- మేడారం జాతర సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం




8లో

# ఖిలాలో.. ఇష్టారాజ్యం




**అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు**

**కొత్తగా పుట్టుకొచ్చిన రిసార్టులు, ఫంక్షన్ హాల్స్**

**పుట్టగొడుగుల్లా ఫుడ్ కోర్టులు**

**పురావస్తు శాఖ నిబంధనలకు తూట్లు**

**పాలిటికల్ అండతో విధ్వంసం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఒకప్పుడు ఖిలా వరంగల్ అంటే పచ్చని పంట పొలాలకు నిలయం. ఆకు కూరలకు ప్రసిద్ధి. కాకతీయ రాజులు నిర్మించిన చెరువులు, పెద్ద పెద్ద బావులు ఈ ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేసేవి. ఇక్కడ పెద్ద మొత్తంలో పండించిన ఆకు కూరలను నిత్యం వరంగల్ కూరగాయల మార్కెట్ కు తరలించి విక్రయించేవారు. అలాంటి పచ్చని పొలాలు నేడు కనుమరుగవుతున్నాయి. ఖిలా వరంగల్ కాంక్రీట్ జంగిల్ గా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా వెలుస్తున్న భవనాలు కాకతీయుల వైభవాన్ని కనుమరుగు చేస్తోంది. అయినా దన దాహం తీరని అక్రమార్కులు రోజుకో ప్రదేశంలో అక్రమంగా నిర్మాణాలు చేస్తూ బల్దియా అధికారులకే సవాల్ విసురుతున్నారు.

## రాజకీయ అండ..

కాకతీయ రాజులు కదలాడిన ఖిలా వరంగల్ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్న రాజకీయ నాయకులే చారిత్రక కట్టడాలను కాలగర్భంలో కలుపుతున్న వారికి అండగా నిలుస్తున్నారు. పొలిటికల్ అండతో విధ్వంసం సృష్టిస్తున్నారు. కోటలో పురావస్తు శాఖ అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదన్న నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టా రాజ్యంగా పెద్ద పెద్ద నిర్మాణాలు చేపడుతున్నారు. కాకతీయుల ఖ్యాతిని మరిచిపోయేలా రిసార్టులు, ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలు చేపట్టారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ఫుడ్ కోర్టులు పురాతన ఆనవాళ్లను కలగర్భంలో కలుపుతున్నాయి. వీటన్నింటికీ బీఆర్ ఎస్ నేతల అండ మెండుగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. వారికి పెద్ద మొత్తంలో ముదులు చెల్లిస్తూ తమ అక్రమ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.






## బల్దియాకే సవాల్..

సామాన్య ప్రజలు తమ సొంత భూమిలో చిన్న పాటి గుడిసె నిర్మించుకున్నా కన్నెర్ర జేసే బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు నిషేదిత ప్రాంతమైన ఖిలా వరంగల్ లో ఇబ్బడి ముబ్బడిగా భారీ నిర్మాణాలు జరుగుతున్నా చేష్టలుడిగి వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బల్దియా అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందినందునే అక్రమ నిర్మాణాలవైపు కన్నెత్తి చూడడంలేదన్న ఆరోపణలున్నాయి. గ్రేటర్ అధికారులకే సవాల్ విసురుతున్న భారీ నిర్మాణాలపై అధికారులు కొరడా జులిపించాల్సి అవసరం ఉందంటున్నారు. కాకతీయుల చరిత్రను ప్రతిబింబించేలా అక్రమ నిర్మాణాలపై బల్దియా అధికారులు ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.

## నోటీసులకే పరిమితం..

ఖిలా వరంగల్ లోని చారిత్రక కట్టడాలతో ఆ ప్రాంతాన్ని సంరక్షించాల్సిన పురావస్తు శాఖ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసేందుకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలున్నాయి. కళ్ల ముందే భారీ నిర్మాణాలు జరుగుతున్నా ఆపలేని పరిస్థితిలో వారున్నారు. వారికి అంగబలం, అర్థబలం లేకపోవడంతో ఏమీ చేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా పురావస్తు శాఖ అధికారులతోపాటు జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ ఖిలావరంగల్ లో నిర్మించిన అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలని నగర ప్రజలు కోరుతున్నారు. లేకుంటే కాకతీయుల చరిత్ర కాలగర్భంలో కలిసి పోతుందని హెచ్చరిస్తున్నారు.

# మహాత్మా గాంధీకి ఘననివాళి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ మహేందర్ జి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ.భారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే తదితరులు గాంధీజీ చిత్రపటం వద్ద పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వైవీ.గణేష్, ఏసీపీలు కిరణ్ కుమార్, భోజరాజు, కిషోర్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సీపీ కార్యాలయంలో..

మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్ ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, సీపీ కార్యాలయ సిబ్బంది ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## స్టేషన్ రోడ్‌లో..

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప నేత అని కొనియాడారు. గాంధీ ఆశయాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్, బండి సుధాకర్, గుల్లపల్లి రామకృష్ణ, పోలేపాక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, సర్దార్ జస్వీర్ సింగ్, పోలే పాక సన్నీ, ఎర్రం మణిదీప్, మంద యశ్వంత్ సేన, దౌడు నాగరాజ్, బొబ్బిలి అక్షయ్ ఎల్లా, గుండా శ్రీనివాస్, శ్యామల మార్క్, మంద ఇమ్మానియేల్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, పొడి శెట్టి సరళా దేవి, రామగిరి శ్రీవిద్య, కొండపర్తి శ్రీలత, దామర కొండ విజయలక్ష్మి, జనగాం లక్ష్మి, ఎస్కే రబ్బాని, ఎండి నాజియా పాల్గొన్నారు



# బ్రహ్మోత్సవాలకు రండి

## మంత్రి సురేఖను ఆహ్వానించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లా రామన్నపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ అర్చకులు పరాశరం శ్రీనివాసాచార్యులు, ఈవో ఎలపాటి రత్నాకర్ రెడ్డి తదితరులు ఆహ్వానించారు. మంగళవారం మంత్రి స్వగృహానికి విచ్చేసిన ఆలయ అర్చకులు ఈ మేరకు ఆహ్వానం పలికారు. అనంతరం బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి స్వామి వారి శేష వస్త్రాలు సమర్పించి, ప్రసాదం అందించి, ఆశీర్వచనం అందించారు.

# బొడ్రాయిప్రతిష్ఠాపనోత్సవానికి రండి

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని కరీమాబాద్ బొమ్మలగుడి భూలక్ష్మి, శ్రీలక్ష్మి, బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బొడ్రాయి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ప్రముఖ వ్యాపారవేత్త కూసం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర క్యాంపు ఆఫీసులో ఆయనను ఈ మేరకు ఆహ్వానం పలికారు. వచ్చే నెల 12నుంచి 14వతేదీ వరకు జరిగే ఈ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో కరీమాబాద్ స్థానిక నాయకులు నాగపురి సంజయ్ గౌడ్, వొగిలిశెట్టి అనిల్, వంగరి కోటేశ్వర్, మేడిది మధు సూదన్, వి.యుగంధర్, ఎన్.అశోక్ తదితరులు ఉన్నారు. వీరి ఆహ్వానం పట్ల ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.

## ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలని కోరుతూ సోమవారం పరకాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని నడికూడ ఆటో డ్రైవర్ల యూనియన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిన్నదని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా సంవత్సరానికి రూ.12 వేలు కాకుండా నెలకు రూ.12 వేలు జీవన భృతి కల్పించే విధంగా కృషి చేయాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు చిలక రాజు, ఉపాధ్యక్షుడు అల్లం వజ్రం, కోశాధికారి భోగి రమేష్ పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ కోర్టు అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని ఏవీవీ స్కూల్ లో 1979-80లో పదో తరగతి చదివిన విద్యార్థులు వారు చదివిన స్కూల్ కు తోటి సహచర విద్యార్థి దివంగత శ్రీ రామ శ్రీనివాస్ జ్ఞాపకార్థం టేబుల్ టెన్నిస్ కోర్టును మంగళవారం అందజేశారు.

## బిర్యానీ సెంటర్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని హుజురాబాద్ రోడ్డు బస్సు డిపో దగ్గర కృప బిర్యానీ సెంటర్ ను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ప్రారంభించారు. గౌరవ కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, అడప రాము, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, బండి రాణి సదానందంగౌడ్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఏకు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్లూరి పవన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అనుభంద విభాగమైన బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్లూరి పవన్ ను జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ నియమించారు. ఈ నియామక పత్రాన్ని మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. బీసీ యువజన సంఘంలో చురుకైన పాత్రను పోషించినందుకు గాను, ఈ పదవిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్, రాష్ట్ర, జిల్లా నాయకులందరికి కల్లూరి పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య కాషాయీకరణను వ్యతిరేకిద్దాం

### శాస్త్రీయ విద్యా విధానానికి ఉద్యమించాలి
### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మతోన్మాద శక్తులపై సమరశీల స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఉద్యమించండని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బీజేపీ అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులపై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక వరంగల్ నగరంలోని తమ్మెర భవన్ లో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అగ్ర భాగాన నిలిచిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకే విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని, స్వదేశంలో కూడా ఆదాని, అంబానీ, టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వవిద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను శాస్త్రీయ విద్యను దూరం చేసేందుకే మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతో తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణకు, విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏఐఎస్ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మౌటం శివ కుమార్, ఖలీల్, సంతోష్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక బక్క జడ్సన్‌ను బలపర్చండి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట ఫాతిమా నగర్ సెయింట్ గాబ్రియల్ స్కూల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఏఐసీసీ మాజీ సభ్యుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ మంగళవారం స్కూల్ ప్రిన్సిపల్ ఆంటోనీ పోలిశెట్టి, ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని ప్రశ్నించే గొంతుకను బలపరచాలని సెయింట్ గాబ్రియల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆంటోనీ పోలిశెట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుడిగా, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే నాయకుడు, ప్రజా గొంతుక బక్క జడ్సన్ పెద్దల సభలో ఉండాలని రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బక్క జడ్సన్ కు పూర్తిగా మద్దతునిస్తూ తమ ఉపాధ్యాయులు అందరూ బక్క జడ్సన్ ను బలపరచండని పట్టభద్రులందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టభద్రులందరికి బక్క జడ్సన్ తన కరపత్రాలను పంచిపెట్టారు

## కంఠాత్మకూర్ జాతర చైర్మన్‌గా రాజిరెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కంఠాత్మకూర్ శ్రీసమ్మక్క-సారక్క జాతర నూతన కమిటీ చైర్మన్ గా కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన రాయిడి రాజిరెడ్డిని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. జాతర కమిటీ వైస్ చైర్మన్ బారాబరి వెంకటస్వామి, డైరెక్టర్లుగా కుమ్మరి నరేష్, పొన్నం పున్నం గౌడ్, భాషిక మధుకర్ యాదవ్, నాగుల వినయ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాయిడి రాజిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయిడి రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రేవూరికి గ్రామ ప్రజలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రాయిడి రాజిరెడ్డికి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల మండల ఎంపీపీ తక్కళ్లపెల్లి స్వర్ణలత, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువకుడి దారుణ హత్య

### మృతుడు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి
### భూతగాదాలే కారణమా..!



**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేందర్ (35)సోమవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. కౌకొండ గ్రామానికి చెందిన మేకల సారమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం కుటుంబ సభ్యులు దశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా సారమ్మ జ్ఞాపకార్థం బంధుమిత్రులు చిందు కళాకారులతో కథ చెప్పించారు. చిందు కళాకారుల కథను చూడడానికి వెళ్లిన యుగంధర్ కొంతమంది మిత్రులతో కలిసి కథ జరుగుతున్న ప్రాంతంలో చలిమంట కాగుతున్నాడు. ఈ క్రమంలో కొందరు గుర్తు తెలియని యువకులు తమ వెంట తెచ్చుకున్న గొడ్డలితో యుగేందర్ పై విచక్షణారహితంగా దాడి చేయడంతో యుగంధర్ అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలాడు. దీంతో గ్రామస్తులు యుగేంధర్ ను ప్రైవేట్ వాహనంలో పరకాలలోని సివిల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యుగంధర్ హత్యకు భూ సంబంధమైన పాత కక్షలే కారణంగా గ్రామస్తులు చర్చించుకోవడం గమనార్హం. నిందితుడు సిద్ధాని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది

### చల్లా ధర్మారెడ్డి పరామర్శ..

మండలంలోని కౌకొండ గ్రామంలో నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైన దళితశక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేంధర్ పార్థీవ దేహాన్ని పరకాల పోస్టుమార్టంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యుగేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్వాతంత్ర్య సంగ్రామంలో భారత దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో అమరవీరుల స్మృత్యర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరులైన ఎందరో మహానుభావుల అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి, 30న అమర వీరుల స్మృత్యర్థం దినోత్సం సందర్బంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన





అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30న గాంధీ వర్ధంతి సందర్బంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటం లో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్, ఏ.ఓ వెంకటరమణ, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళి




**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ జాతిపిత మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా మలుచుకుని ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన గొప్ప మహానీయులు గాంధీజీ, స్వరాజ్య సాధనకు అహింస అనే ఆయుధాన్ని వాడి ప్రపంచానికి దాని ప్రాధాన్యతను తెలిసేలా చేసిన ధీశాలి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల పార్టీ ప్రధానకార్యదర్శి డాక్టర్ మలహాల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత –మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్ల నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి నీరాటి రాములు, కాంగ్రెస్ నాయకులు దుప్పటి మల్లేష్, అనిల్, విజేందర్, సుధయ్య, దుప్పటి అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం

**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్ )కార్పొరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ హనుమకొండలో మంగళవారం అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు . ఈ సందర్బంగా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి భారతదేశ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి జ్ఞాపకార్థం రెండు నిముషాలు మౌనం పాటించారు. అలాగే ఉద్యోగస్తులందరూ తమ పని ప్రదేశాలలో అమరులైన వారి జ్ఞాపకార్థం రెండు నిముషాలు మౌనం పాటించారు.



## బీజేపీలో చేరిన పింగిలి విజయలక్ష్మి



**వరంగల్ వాయిస్, నెక్కొండ :** మండలంలోని పనికర గ్రామ సర్పంచ్ పింగిలి విజయలక్ష్మి మోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట రంజిత్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు.

## శాయంపేటలో ..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింసలనే ఆయుధాలుగా మలుచుకొని యావత్ భారతావనికి స్వేచ్ఛ స్వాతంత్రాలను ప్రసాదించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. అంటరానితనం, కుల,పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే యావత్ దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని నమ్మి గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన మహనీయుడు గాంధీ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, రఫీ, నిమ్మల రమేష్, ఎండీ హైదర్, కుక్కల భిక్షపతి, రవిపాల్, రాజు, మార్కండేయ, చిరంజీవి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండలం గుర్తూరులో..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని గుర్తురు గ్రామంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానిక ిముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మోత్కూరి రవీంద్రచారి పాల్గొని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. నేడు మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రపంచ దేశాలు నడుస్తున్నందుకు భారతీయులుగా మనందరికీ గర్వకారణం అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలని 80ఏళ్ల క్రితమే గాంధీజీ చెప్పారని గుర్తుచేశారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావించి గ్రామ స్వరాజ్యం కోసం గాంధీ కలలు కన్నారన్నారు. గుర్తురు గ్రామ అభివృద్ధికి గ్రామంలోని వివిధ వార్డులలో పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు నిర్మించడంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు కల్పించి గాంధీ కన్న కలలను నిజం చేశానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మాధవి రమేష్, మాజీ ఎంపీటీసీ మోత్కూరి సాహితీ, ఉపసర్పంచ్ ఆవుల సుజాత రవికుమార్, వార్డు సభ్యులు పెంట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, ఉమ్మగాని ఎల్లగౌడ్, ఉమ్మ గాని మమత, గుద్దేటి లక్ష్మి, మిట్ట శీను, వెల్తూరి ఉప్పలమ్మ, వెల్తూరి మౌనిక, బుర్ర రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ తల్లాడి వేణు, పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నేపల్లి ఆలయ పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** మంగళవారం తాడ్వాయి మండలంలోని కన్నెపల్లి గ్రామంలోని సారలమ్మ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ సుందరీకరణ పనులు పూర్తి చేయాలని, సారమ్మ దేవాలయ పెయింటింగ్, ఆవరణలో లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మేడారంలోని టీటీడీ కళ్యాణ మండపంలోని మీడియా సెంటర్ ను పరిశీలించారు. జరుగుతున్న పనుల పురోగతి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోపు నాణ్యత పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం, ఏఈ అజిత్ కుమార్, స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఇటీవల అనారోగ్యంతో రిపోర్టర్ కాలేశ్వరం నరసయ్య తల్లి కాలేశ్వరం ఉప్పలమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మంగళవారం వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మహాత్మా గాంధీ వర్ధంతి మంగళవారం సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, రంగమ్మ, ఎంపీటీసీలు కృష్ణ, రవి ఉష, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీడికంటి రాజకుమార్, అస్లాం, వెంకట్ రెడ్డి, భాస్కర్, చిన్న నాగేష్, కాడరి రవి, గోల్లూరి పృథ్వీ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి నివారణపై అధికారులు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ రోజు నుంచి ఫిబ్రవరి 13 వరకు ప్రతి వార్డులలో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రతిజ్ఞలో భాగంగా నా కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా కమ్యూనిటీలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కొల్పోయినా, మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు తెలియక పొయినట్లైతే, లేదా కుష్టు వ్యాధి కారణంగా కనిపించే అంగ వైకల్యం ఏర్పడిన వారిపట్ల శ్రద్ధ వహిస్తానని, వారి నివాసానికి సమీపంలో ఉన్న ఏదైనా ప్రభుత్వ సంస్థ నుంచి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలనిస్తాని, నా సొంత కుటుంబ సభ్యుల లాగా భావించి, వారికి నేను ప్రేమతో చికిత్స చేస్తానని, ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుంది. సత్వర చికిత్స వలన అంగ వైకల్యాలను నివారించవచ్చు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు. కుష్టు వ్యాధికీ సంబందించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చేస్తాను. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా, సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని డీఐఓ డాక్టర్ అన్వేషిని ప్రతిజ్ఞ చేయించారు. ఈరోజు స్పార్స్ లైబ్రోసి అవగాహన సదస్సులో డాక్టర్ రోహిణి మెడికల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, సీహెచ్ఓ వి.రాజయ్యు, పీఎంఓ ఏ.మల్లయ్యు, డీపీఎంఓ కే.వలియా, హెచ్ వి బృంద, ప్రసాద్, గోపికృష్ణ, ఏ.ఎన్.ఎమ్స్, ఆశా వర్కర్స్, లోకల్ రిప్రెజెంటిటీస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** ప్రతీ ఒక్క పౌరుడు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం కరపత్రాలను ఎమ్మెల్యే మురళీనాయక్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని అన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా ఉన్నత చదువులు చదువుకొని చట్టాలు, పౌర హక్కులపై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, తరాల వీరేశ్, అల్లం నాగేశ్వరరావు, మిట్టగడుపుల యాకన్న, నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు కొనకటి మహేందర్ రెడ్డి, రైతులు సామ సుధాకర్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** జర్నలిస్ట్ బోగోజు సురేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తొర్రూరు తహసీల్దార్ బి.వినోద్ కుమార్ అన్నారు. ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ సురేష్ కుటుంబ సభ్యులను దశదినకర్మ సందర్భంగా వారి స్వగ్రామం గొట్టిపర్తికి వచ్చి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. కుటుంబ పెద్ద లేకపోతే ఆ కుటుంబం ఎన్ని కష్టనష్టాలు భరించాల్సి వస్తుందో అందరికీ తెలుసని అన్నారు. జర్నలిస్టు సురేష్ కు ఇరువురు చిన్న కుమారులే కావడం ఎంతో విచారకరమని, వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. పుష్పాంజలి ఘటించిన వారిలో జర్నలిస్టులు బందు శ్రీధర్, పల్లె యాకాంతం, కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, వీరాంజనేయులు, దిలీప్, మహేష్, రమేష్, కిషన్ చారి, మహేందర్, బోగోజు సురేష్ ఆప్త మిత్రులు నిమ్మల శేఖర్, తంగళ్లపల్లి వీరన్న, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్, రాంబాబు, సురేష్ కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలి

### మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కుష్టు వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లీ రామచంద్రయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ సరస్వతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత ఆధ్వర్యంలో జనవరి 30న జరుపుకునే కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కోవిడ్ ప్రధాన అంశంగా మారిందని, ప్రపంచం ఇతర సమస్యలను నిర్లక్ష్యం చేసిందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా కుష్టి వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించారన్నారు. కుష్టు వ్యాధిని ప్రపంచవ్యాప్తంగా నిర్మూలించడానికి వ్యక్తుల మధ్య హద్దులు చెరిపేయాలని, దీనివల్ల కుష్టు వ్యాధి బారిన పడ్డ స్త్రీలు, పురుషులు, పిల్లలు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుష్టు నివారణకు తక్షణం గుర్తించడం సరైన చికిత్స మాత్రమే కాదని, సామాజిక మార్పు అవసరమని అన్నారు. కుష్టు వ్యాధి బారినపడ్డ వారిపట్ల వారి కుటుంబం పట్ల వివక్ష చూపరాదని, వారు గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్టస్వామి, కౌన్సిలర్లు, భూసాని రాము, గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, కో ఆప్షన్ సభ్యుడు జలీల్, నాయకులు జై సింగ్, బిజ్జాల అనిల్, పేర్ల జంపా, నల్లపు రాజు, మెడికల్ డిపార్ట్ మెంట్ కు చెందిన వనకర్, విజయ్ కుమార్, జయమని, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ ఆదేశాల మేరకు డాక్టర్ నరసింహారెడ్డి ఫిజియోథెరపిస్ట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఫోర్ట్ వరంగల్ లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన , వక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా, స్పర్శ లెప్రసీ అవగాహన ఉద్యమంలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 30 నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 13 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి(లెప్రసీ) కుష్టి వ్యాధికి సంబంధించిన లక్షణాల పైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చర్మం పైన ఏ రకమైన మచ్చలు ఉన్నా దగ్గర లోని అరోగ్య కార్యకర్తను గానీ, ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ను గానీ సంప్రదించాలని తెలిపారు. కుష్టి వ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందిస్తారని, వ్యాధి పట్ల భయాన్ని వీడాలని సూచించారు. కుష్టి వ్యాధి రహిత సమాజాన్ని సాధించడానికి ప్రజలందరూ సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ఎస్.రవీందర్, డీపీఎమ్ఓ అనుపమ, డీపీఏమో సువార్త, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టు రహిత సమాజ స్థాపనకు కృషి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కుష్టు రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ 75వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ బ్యాక్టీరియా వలన కుష్టి వ్యాధి వస్తుందని, చర్మానికి, నరాలకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధిని ఎండీటీ చికిత్సతో 6 నెలల నుంచి 12 నెలల్లో పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. చర్మంపై ఏ రకమైన మచ్చలు ఉన్న సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, కుష్టు వ్యాధి పట్ల ఉన్న భయాన్ని విడనాడాలని డాక్టర్ సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ మాజీ కార్యదర్శి మామిడి అశోక్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, లైన్ ఇన్ స్పెక్టర్ దామోదర్, నాయకులు బూర కుమారస్వామి, దైనంపల్లి బాబు, వైద్య సిబ్బంది వెంకటేశ్వర వర్మ, చలపతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీహార్ కూలీలతో వరి నాట్లు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** **యాసంగి** సీజన్ లో వరి నాట్లకు కూలీల కొరత రైతులను వేధిస్తుంది. సమయానికి కూలీలు దొరకకపోవడం, యాసంగి సీజన్ అదును దాటి పోతుండటంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇందులో భాగంగా బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన కూలీలతో వరి నాట్లు వేపిస్తున్నారు. బీహార్ కు చెందిన మగ కూలీలు 20మంది రోజుకు ఐదు ఎకరాల చొప్పున ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కుంభం పల్లి, వల్లెం కుంట, కొయ్యూరు, ఎడ్లపల్లి, కొండంపేట గ్రామాల్లో వరి నాట్లు వేస్తున్నారు. ఎకరాకు రూ.5 వేల చొప్పున వీరు వరి నాట్లు వేస్తుండటం తో రైతులు బీహార్ కూలీల వైపు మొగ్గు చూపుతున్నారు.

## 'గావ్ చలో అభియాన్' జిల్లా కో కన్వీనర్‌గా కనుకుంట్ల



వరంగల్ వాయిస్, వరంగల్ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రకాష్ నడ్డా మార్గదర్శకత్వంలో 'గావ్ చలో అభియాన్' కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా కనుకుంట్ల రంజిత్ కుమార్ ను నియమించారు. తనపై నమ్మకంతో వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా ప్రకటించినందుకు రంజిత్ కుమార్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి, వరంగల్ జిల్లా నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 17మందికి జరిమానా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో మొత్తం 17మందిపై కేసు నమోదు చేసినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.సీతారెడ్డి వెల్లడించారు. ఈ 17మందిని కోర్టులో హాజరు పరచగా రూ.24,200 జరిమానా విధిస్తూ రెండో తరగతి మేజిస్ట్రేట్ రమేష్ బాబు తీర్పునిచ్చారన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఏడుగురికి రూ.4,300 జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

## టీవీసీసీ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ :** వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కోసం ఎన్నికల సంఘం అవకాశం కల్పించిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్ ప్రెసిడెంట్ భైరపాక ప్రశాంత్ అధ్యక్షతన పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు సహకార సంస్థ మాజీ చైర్మన్ డా.కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటర్ల నుండి దరఖాస్తులు అందించి, పలువురు నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసలైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని ఎన్నుకొనేందుకు మనందరం బాధ్యతగా ఓటరు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 06 ఓటరు నమోదుకు చివరి తేదీగా ఉంది కాబట్టి, ఇప్పటివరకు తక్కువ సంఖ్యలో ఓటరు నమోదు జరిగింది. సమయం సరిపోలేని పక్షాన ఓటరు నమోదు తేదీని పొడిగించాలని ఆయన ఎన్నికల సంఘాన్ని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ జడ్పీటీసీ సభ్యుడు డా.కొప్పుల సైదిరెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, హసన్ పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డా.బండి రజినికుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డా.వీరేందర్, డా.కొమురయ్య, 17వ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, సీనియర్ నాయకులు డా.సురాసి కృష్ణ, విజిలెన్స్ కమిటీ మెంబర్ పోలపల్లి రామ్మూర్తి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర, డా.మేడారపు సుధాకర్, సంగాని సూర్య కిరణ్, కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, బీఆర్ఎస్వీ ఇంఛార్జిలు జెట్టి రాజేందర్, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, ఐలోని అభిషేక్, మాలకుమ్మరి పరుశురాములు, రత్నం అశోక్, కొత్తూరి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో మండల అభివృద్ధి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల అభివృద్ధి కోసం అందరి సహకారంతో ఐదేళ్లలో అభివృద్ధి చేశామని, అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అని ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు. మంగళవారం రఘునాథ్‌పల్లి మండల సర్వ సభ సమావేశం ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో సహకరించినందుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆమె అన్నారు. మండలంలో పలు సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు సభ్యులు కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాతో పాటు పూలమాలవేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యుగంధర్, ఎంపీడీవో హుస్సేన్, ఎస్సై రఘుపతి, ఎంపీటీసీలు ఉషా రవి, కృష్ణా సోమనాథ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ గుప్తా, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ జడ్పీటీసీ గౌరవ సభ్యులు బోల్లం మణికంఠ, మండల ఎంపీటీసీలు, సర్పంచులు సభకు గైర్హాజరై సభను బహిష్కరించారు.

## హెచ్ఎం శ్రీకాంత్‌కు వీడ్కోలు సన్మానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కరీమాబాద్ లో బదిలీపై వెళ్లిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ధోనికైనా శ్రీకాంత్ కు వీడ్కోలు సన్మానం కార్యక్రమం ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పి.రేఖ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మరపల్ల రవి పాల్గొని మాట్లాడుతూ దొనికైనా శ్రీకాంత్ చక్కగా పని చేసి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. అదే విధంగా బదిలీ మీద వెళ్లినా కూడా పాఠశాలను కూడా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో పాఠశాలను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, దుర్గం రవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరాచారి, రఘు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చక్రపాణి, శారద, అనురాధ, సుమిత్ర, వీరేంద్ర ప్రసాద్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేందర్, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు తరాల రాజమణి రవితేజ, సామాజిక కార్యకర్త మార్గం రాజ్ కుమార్, పాఠశాల ఓఎస్ సురేష్, వీవీ రచన తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని మార్కెట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక సర్పంచి పర్వతగిరి రాజు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విక్రయదారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్లోనే విక్రయాలు జరపాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ షెడ్లను దాత సాహి చారబుల్ ట్రస్ట్ బూర గోపాలకృష్ణ గౌడ్ స్వారకార్థం నిర్మించగా, ట్రస్ట్ చైర్మన్ గొంది నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మార్క సుమలత, ఎంపీడీవో చేతన్ కుమార్, ఆత్మకూర్ కార్యదర్శి యాదగిరి, వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపూర్ రమేష్, కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, రేవూరి జలంధర్ రెడ్డి, బరపట్ల కిరీటి, యూత్ అధ్యక్షులు తనువుల సందీప్, భయ్యా తిరుపతి, మాజీ సర్పంచ్ నాగేల్లి సామల్, కాడబోయిన రమేష్, రవి, ఎండీ కాజా, జిన్నవెంకన్న, జయపాల్ రెడ్డి, వెల్దే వెంకటేశ్వర్లు, నత్తి సాంబయ్య పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన జీటీడీయూ రాష్ట్ర బాధ్యులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఉపాధ్యాయ డాక్టరేట్ యూనియన్ బాధ్యులు మంగళవారం మంత్రి పేషీలో కొండా సురేఖను కలిశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుమారు 25సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నత విద్య అర్హతలైన పీహెచ్ డీ పొందిన జీటీడీయూ సభ్యులు, ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో, డైట్, ఎస్సీఈఆర్టీ వంటి సంస్థలలో వారి సేవలను వినియోగించుకోవాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా జీటీడీయూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొమ్మర కుమారస్వామి మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ ను రెగ్యులరైజ్ చేసిన సంగతి విధితమే. అదేవిధంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులైన మా సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. దీనికి స్పందించిన మంత్రి కొండా సురేఖ మీ న్యాయమైన అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ సత్యం, డాక్టర్ మలహర్రావు, డాక్టర్ బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, రేగొండ :** నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రవి కుమార్ ను మంగళవారం జగ్గయ్యపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు అమ్ముల సదానందం, ఉప సర్పంచ్ ఒడ్డెలా రాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల కోసం ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటామని వారు అన్నారు. ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ బహూకరణ



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాజీ గ్రామ సర్పంచ్ ఏడెల్లి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎడెల్లి వెంకట్ రెడ్డి, ఎడెల్లి సునీల్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కు మంగళవారం మైక్ సెట్ ను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి అధ్యక్షత సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిషిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ఇలాంటి పరికరాలను అందించడం చాలా సంతోషకరమన్నారు. నారాయణ రెడ్డి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంక ముందు ఎన్నో చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డిని ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, రాధాకృష్ణ, సంధ్యారాణి, రంజాన్, కోటి, వార్డు మెంబర్ తూర్పాటి మల్లేష్, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, పెండ్యాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేరెళ్ల పరశు రామ్ ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో దగ్ధమవడంతో మంగళవారం పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, పరకాల మాజీ శాసనసభ్యుడు భిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. అదే విధంగా హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు మేకల రాజావీరు తమ్ముడు నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైన దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేంధర్ పార్థీవ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సక్కపల్లె గ్రామానికి చెందిన కేశిరెడ్డి సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందులో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, నడికూడ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు పర్నెం రవీందర్ రెడ్డి, దుబాసి వెంకటస్వామి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, ముత్యాల దేవేందర్, మాచబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో సందడి చేసిన ధనుష్, నాగార్జున..

## కపిల తీర్థం నంది సర్కిల్‌లో షూటింగ్



నాగార్జున ధనుష్ తో కలిసి నటిస్తున్నారు. టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ధనుష్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ షూటింగ్ తిరుపతిలో జరుగుతోంది. తిరుపతిలోని కపిల తీర్థం నంది సర్కిల్‌లో ధనుష్, నాగార్జున కాంబినేషన్‌లో సీన్స్ ను తెరకెక్కిస్తున్నారు. నాగార్జున ఇటీవలే నాసామిరంగ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. సంక్రాంతికానుకగా వచ్చిన ఈ సినిమా మంచి కలెక్షన్స్ ను సాధించింది. ఇక ఇప్పుడు నాగార్జున ధనుష్ తో కలిసి నటిస్తున్నారు. టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ధనుష్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ షూటింగ్ తిరుపతిలో జరుగుతోంది. తిరుపతిలోని కపిల తీర్థం నంది సర్కిల్‌లో ధనుష్, నాగార్జున కాంబినేషన్‌లో సీన్స్ ను తెరకెక్కిస్తున్నారు. దాంతో ఉదయం నుంచే తిరుమలకు వెళ్లే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. దాంతో విద్యార్థులు, ఉద్యోగులతో పాటు భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కొందరు భక్తులు దీని పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ.. అన్ని అనుమతులు తీసుకొనే షూటింగ్ చేస్తున్నామని మూవీ యూనిట్ చెప్తోంది.

# వరుస సినిమాలతో బిజీగా అనుపమ




కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్‌కు తెలుగులో ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. త్వరలోనే టిల్లు స్క్వేర్ సినిమాతో రాబోతుంది ఈ బ్యూటీ. తెలుగు, తమిళ్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది అనుపమ.

ఉంగరాల కురులతో.. కలువ కళ్లతో యూత్‌ను కట్టిపడేస్తుంది. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

పట్టు చీరలో.. జడలో మ్లలెపూలు.. మెడలో తాళి చూపిస్తూ కొన్ని ఫోటోస్ షేర్ చేసింది ఈ కేరళ కుట్టి. దీంతో అనుపమ ఫోటోస్ పై ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.



# ఫిబ్రవరి 2 న వస్తున్న బూట్ కట్ బాలరాజు

బిగ్ బాస్ రియాలిటీ షోతో గుర్తింపు తెచ్చుకున్న సయ్యద్ సోహైల్, 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. కోనేటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదలకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ వీడియోలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. సినిమాపై భారీగా అంచనాలు పెంచాయి. తాజాగా 'బూట్ కట్ బాలరాజు' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ వేడుకలో కామెడీ బ్రహ్మ బ్రహ్మానందం, మంచు మనోజ్, సందీప్ కిషన్, సాయి రాజేష్, లక్ష్మి భూపాల్ సహా పలువరు సినీ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సోహైల్ తన సినిమా గురించి కీలక విషయాలు వెల్లడించాడు. ఈ సినిమా కోసం మా సర్వస్వం ధారపోశాం. కొన్ని సార్లు ఏడ్చాం కూడా.  నన్ను నేను నిరూపించుకోవాలి అనే కసి ఏర్పడింది' అని సోహైల్ అన్నారు. స్టేజి మీద మోకాళ్ల మీద కూర్చొని అందరికీ విజ్ఞప్తి చేశారు. 'నా సినిమాను థియేటర్ కు వెళ్లి చూడండి. సినిమా గురించి ఇంత కంటే ఎక్కువ పబ్లిసిటీ చేసుకునేందుకు డబ్బులు లేవు. మీరంతా చూసి ఆశీర్వదించండి' అంటూ కంటతడి పెట్టుకున్నారు సోహైల్.

# విడుదలలో మళ్లీ అనుమానాలు



ఈ మధ్యకాలంలో తెలుగు సినీ పరిశ్రమలో సినిమాల రిలీజ్ డేట్స్‌పై పెద్ద చర్చలే జరుగుతున్నాయి. సినిమాల మధ్య ఎక్కువగా క్లాష్ రాకూడదని, అన్ని సినిమాలకు సమానంగా లాభాలు వచ్చేలా చూడాలని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు చర్చించుకొని మూవీస్ రిలీజ్ డేట్స్‌ను అనౌన్స్ చేస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చూస్తున్నారు. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'దేవర' భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అందుకే ఏ పోటీ లేకుండా ఈ మూవీని ఏప్రిల్ 5న విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఈ మూవీని సోలో రిలీజ్ చేయడానికి సూర్య హీరోగా నటిస్తున్న 'కంగువ'ను సైతం వెనక్కి తప్పించారు. కానీ ఇంతలోనే ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు 'దేవర' మేకర్స్. ఈ సినిమా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్సులు ఉన్నాయని టాలీవుడ్‌లో వార్తలు వైరల్ అవుతున్నాయి.

# 'ప్రత్యేక'పాలనలోకి.. గ్రామపంచాయతీలు



## రేపటితో ముగియనున్న సర్పంచ్ ల పదవీ కాలం
## పాడిగించాలంటున్న నేతలు

**వరంగల్ వాయిస్, డోర్నకల్/నడికూడ :** దేశ అభివృద్ధికి పట్టుగొమ్మలైన గ్రామపంచాయతీల పాలన ఫిబ్రవరి నెల నుంచి ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళనుంది. జనవరి నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగియనున్నందున ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు రంగం సిద్ధం చేసింది. బీసీల రిజర్వేషన్ అంశం, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు మొగ్గు చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. ఎన్నికలు జరిగే వరకు గ్రామ పాలనను అధికారులే చూసుకోనున్నారు. ఈ మేరకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించే బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### ఫిబ్రవరి 1న పదవిలోకి..

ఫిబ్రవరి 1, 2019న సర్పంచులు బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది జనవరి 31తో వీరి పదవీకాలం ముగుస్తుంది. నిర్ధీత కాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటే జనవరి మొదటి వారంలోనే ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదు. అయితే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లపై మొదట అధికారులు హడావిడి చేసినా ఆ తర్వాత నెమ్మదించారు. దీంతో మరో రోజు మాత్రమే సర్పంచులకు పదవికాలం ఉండటంతో ఇప్పట్లో ఎన్నికలు జరగవని తేటతెల్లమైంది.

### వీరినే కొనసాగించాలి..

జనవరి 31 తేదీన తేదీతో పాలకవర్గం పదవీకాలం ముగియనుంది. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గడువులో ఎన్నికల నిర్వహించకపోతే గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి పల్లెపాలన కొనసాగించాలి. గతంలో పదవీ కాలం ముగిసిన పాలవర్గాలే ఎన్నికలు జరిగే వరకు పర్సన్ ఇంచార్జిలుగా కొనసాగేవారు. నూతన పంచాయతీరాజ్ చట్టం దీన్ని అనుమదించటం లేదు. దీంతో పరిపాలన సౌలభ్యం కోసం ప్రత్యేకాధికారుల జాబితా తయారు చేయాలని మండలం ఆధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో రెవెన్యూ, పంచాయతీరాజ్ తో పాటు ఇతర శాఖల అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది.

### రిజర్వేషన్ పై సందిగ్ధ..

నూతన సర్పంచ్ ఎన్నికలకు మరో ఆరు నెలలు కాలం పడుతుంది. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో సర్పంచ్ రిజర్వేషన్ పదేళ్ల కాలానికి వర్తించేలా పంచాయతీ చట్టం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత రిజర్వేషన్ ప్రక్రియతోనే ఎన్నికల నిర్వహిస్తారా లేదా మార్పులు చేస్తారా అన్న సందేహం నెలకొంది. నెల రోజులు క్రితమే గత రిజర్వేషన్ల ఎన్నికైన సర్పంచులకు వారి కుల తదితర వివరాలను ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు నివేదించారు. ఒకవేళ చట్టంలో మార్పులు తెస్తే జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ, సామాజిక వర్గాల రిజర్వేషన్లు కేటాయిస్తారు. దీనికి తోడు కొత్తగా మరికొన్ని పంచాయతీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కాగా ఈ ప్రక్రియ అంతా ఇప్పట్లో అయ్యేలా లేదు.

### పదవీ కాలం పొడిగించాలి..:
**– ఊర రవీందర్రావు, సర్పంచ్,నడికూడ**



గడిచిన ఐదు సంవత్సరాల్లో సర్పంచ్ గా ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాం. అయితే గ్రామలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్నాయి. ప్రభుత్వం వాటిని వెంటనే చెల్లించాలి. సంక్షేమ పథకాల అమలులో సర్పంచుల, ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం అయినందును వారి పదవీ కాలాన్ని పొడిగించాలి.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలి :
**– బోసు వెంకన్న, సర్పంచు ఫోరం అధ్యక్షుడు, డోర్నకల్**



కరోనా కాలంలో సోంత డబ్బులు వెచ్చించి ప్రజలకు సేవలు చేసాం. లక్షల రూపాయాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని వెంటనే చెల్లించాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవు. అదే విధంగా కొత్తగా సర్పంచ్ నియామకం అయ్యే వరకు పాత సర్పంచుల సేవలను వినియోగించుకోవాలి.

# ఈవీఎం, వీవీ ప్యాట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**కలెక్టరేట్ లో అవగాహన కేంద్రం ప్రారంభం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్ ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఏనుమాముల గోడౌన్ లో శిక్షణ కొరకు భద్రపరచిన రిజర్వ్ ఈవీఎం యంత్రాల్లో ఎనిమిది యంత్రాలను, వీవీ ప్యాట్లను తీసి ఆయా నియోజకవర్గ ఈఆర్ ఓ లను కేటాయించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిధులైన వరంగల్ జీడబ్ల్యూఎంసీ కార్యాలయం, నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం, వర్ధన్నపేట బస్ స్టేషన్ లలో అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం మన హక్కు అని, ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్ ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దానిపై జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డీపీఆర్ ఓ ఆయూబ్ అలీ, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఇన్ఫోర్మాటిక్ అధికారి అప్పిరెడ్డి, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, జగదీష్, సదానందం, రమేష్ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10లోగా పనులు పూర్తి కావాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మేడారం జాతర సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేడారం మహా జాతర నేపథ్యంలో జిల్లా పరిధిలో రోడ్ల పనులు, సైన్ బోర్డులు, భద్రత ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో భాగంగా రోడ్లు, భవనాలు, పోలీస్, కుడా, మున్సిపల్ కార్పొరేషన్, నేషనల్ హైవేస్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, సైన్ బోర్డుల ఏర్పాటు పనులను ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. కటాక్షపూర్ వరకు రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నగరంతోపాటు జిల్లాకు సంబంధించిన అన్ని రహదారులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్టులు, ఇరుకైన వంతెనల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు భవనాలు, నేషనల్ హైవేస్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మేడారం మహా జాతర జరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికారులు సమన్వయంతో పనులు చేయాలని పేర్కొన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి ఆరెపల్లి వరకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ అండ్ బి ఈఈ ఎల్.రాజం తెలిపారు. హంటర్ రోడ్డు మార్గంలో కూడా తమ శాఖ తరపున రోడ్ సేఫ్టీ కోసం పనులను పది రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా కటాక్షపూర్ వరకు రోడ్డు మరమ్మత్తు పనులు, వంతెనల వద్ద రోడ్డు సేఫ్టీ పనులను ఫిబ్రవరి 10లోగా పూర్తి చేస్తామని ఎన్ హెచ్ ఈఈ మనోహర్ అన్నారు. ఎర్రగట్టు గుట్ట నుంచి పరకాల వరకు ఉన్న రోడ్డుకు సంబంధించిన పనులు, ముళ్ల కంపలను ఫిబ్రవరి 10లోగా తొలగిస్తామని అదేవిధంగా హుజూరాబాద్ నుంచి పరకాల వరకు రోడ్డు మరమ్మత్తు పనులు, సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ సమావేశంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.భారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, ఏసీపీలు కిరణ్ కుమార్, కిషోర్ కుమార్, భోజరాజు, ఎంవీఐ కంచి వేణు, కుడా పీఓ అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వంద శాతం పన్ను వసూలు చేయాలి

**కమిషనర్ షేక్ రిజ్వానా బాషా**





**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగర పరిధిలో వందకు వంద శాతం పన్ను వసూలు చేయాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వానా బాషా ఆదేశించారు. మంగళవారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్లపై అధికారులతో ఆయన సమీక్షించారు. పన్ను వసూళ్లలో పక్షపాతం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎట్టి పరిస్థితిలో పెండింగ్ ఉండకూడదన్నారు. లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు చేపట్టాలన్నారు. పన్నులు చెల్లించకుంటే నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమీషనర్/వరంగల్ సర్కిల్ పన్నుల వసూలు సూపర్ వైజింగ్ ఆఫీసర్ ఆనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, రెవెన్యూ అధికారులు షాహ్జాది బేగం, శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ తో పాటు బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com